ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 01.12.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల న్యాయమైన ఆకాంక్షలను నెరవేర్చడానికి నిబద్ధతతో పనిచేయడం ఎంపీల విధి అని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు.
2. దేశ ఆర్థిక వృద్ధి నేడు ఉన్నత శిఖరాలకు చేరుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
3. బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్ ను బలోపేతం చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా తక్షణ సంస్కరణలు అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పిలుపునిచ్చారు.
4. HIV ఎయిడ్స్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండా ల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు.

**రాధాకృష్ణన్**

పార్లమెంటు సభ్యులు రాజ్యాంగాన్ని కాపాడాలని , పార్లమెంటు ప్రవర్తన లక్ష్మణ రేఖను పాటించాలని రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సభ్యులను కోరారు. ఈరోజు ప్రారంభమైన శీతాకాల సమావేశాల మొదటి రోజున చైర్మన్‌గా మొదటిసారి ఎగువ సభ కార్యకలాపాలను నిర్వహిస్తున్న రాధాకృష్ణన్ మాట్లాడుతూ ... ప్రజల న్యాయమైన ఆకాంక్షలను నెరవేర్చడానికి నిబద్ధతతో పనిచేయడం ఎంపీల విధి అని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో మాత్రమే ఒక వ్యక్తి అత్యంత వినయపూర్వకమైన ప్రారంభం నుండి ప్రజా జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగగలడని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన సభ్యులకు ఉప రాష్ట్రపతి కృతజ్ఞతలు తెలిపారు.

బైట్ ... రాధాకృష్ణన్

ఎన్ఎస్డీ

**LS RS PROCEEDINGS-2**

ఈరోజు రాజ్యసభ ఉదయం 11 గంటలకు ప్రారంభమైనప్పుడు జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కి చెందిన గురువిందర్ సింగ్ ఓబెరాయ్ , చౌదరి మహమ్మద్ రంజాన్ , సజ్జాద్ అహ్మద్ కిచ్లు లు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజ్యసభకు మొట్టమొదటిసారి అధ్యక్షత వహిస్తున్న ఉప రాష్ట్రపతి CP Radhakrishnanకు ఆహ్వానం పలుకుతూ , ఆయన ఒక సామాన్య కుటుంబం నుంచి తన జీవితాన్ని ప్రారంభించి ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక కావడం దేశ ప్రజాస్వామ్య నిజమైన సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు.

PM ON VP WELCOME

NSD

**RS - PM VISHWAKARMA**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇప్పటి వరకు రెండు కోట్ల 72 లక్షల మంది చేతివృత్తుల వారు నమోదు చేసుకున్నారని ప్రభుత్వం తెలిపింది. చేతులు , పనిముట్లను ఉపయోగించి చేసే 18 సాంప్రదాయ వృత్తులకు చెందిన కళాకారులకు చేతి వృత్తులవారికి పూర్తి స్థాయి సమగ్రమైన మద్దతు అందించడానికి ఐదు సంవత్సరాల కాలానికి ఈ పథకం 2023లో ప్రారంభించడం జరిగిందని, రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో సూక్ష్మ , చిన్న మధ్య తరహా పరిశ్రమల సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలియజేశారు. 23 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు నైపుణ్య శిక్షణను అందించామని , ఏడు లక్షల మంది లబ్ధిదారులకు 23 కోట్ల రూపాయలకు పైగా డిజిటల్ ప్రోత్సాహకాలు చెల్లించామని శోభా కరంద్లాజే చెప్పారు.

పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడిన ప్రధానమంత్రి , దేశ ఆర్థిక వృద్ధి నేడు ఉన్నత శిఖరాలకు చేరుకుంటోందని అన్నారు. ఈ వేగం భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశలో పయనించడానికి కొత్త విశ్వాసాన్ని ఇస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏదైనా సాధ్యమేనని భారత్ నిరూపించిందని ప్రధానమంత్రి అన్నారు.

NSD

**LS RS PROCEEDINGS**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభం కాగా ఈ సమావేశాలు మొత్తం 19 రోజులు జరుగుతుండగా 15 సార్లు పార్లమెంటు సమావేశం అవుతుంది. ఈరోజు ఉదయం 11 గంటలకు లో కసభ ప్రారంభం కాగా లోక్ సభాపతి ఇటీవలనే మరణించిన పూర్వ లోక్సభ సభ్యులు ధర్మేంద్ర, కల్నల్ సోనా రామ్ చౌదరి, ప్రొఫెసర్ విజయకుమార్ మల్హోత్ర, రవి నాయక్ లకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి మరణానికి సంతాప సూచకంగా ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అంత ముందు సభాపతి ప్రజా జీవితంలో వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. లోక్సభలో ప్రశ్నోత్తర సమయం ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు ఎన్నికల జాబితాకి సంబంధించి Special Intensive Revision తో సహా పలు అంశాలకు సంబంధించి నినాదాలు చేయటం ప్రారంభించారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు తమ నిరసనలు కొనసాగించడంతో సభాపతి లోక్సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

**EVE LOK SABHA ADJOURN**

తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు లోక్సభ సమావేశమైనప్పుడు , ప్రతిపక్ష సభ్యులు SIR అంశంపై చర్చకు డిమాండ్ చేయగా , నినాదాల మధ్య , ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పొగాకు, దాని సంబంధిత ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం విధించడానికి సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. పాన్ మసాలా వంటి నిర్దిష్ట వస్తువుల ఉత్పత్తిపై సెస్సు విధించడానికి ఆరోగ్య భద్రత జాతీయ భద్రతా సెస్సు బిల్లు 2025ను కూడా మంత్రి

ప్రవేశపెట్టారు. ఆందోళనలు కొనసాగుతుండగా, సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి లోక్‌సభ సమావేశమైనప్పుడు , కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్ వస్తు, సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు , 2025ను పరిశీలన ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాల ఆందోళనల మధ్య , బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అంతకుముందు , ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు , 2025 ఐసిసి మహిళల ప్రపంచ కప్ గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టును , 2025 మహిళల టి20 క్రికెట్ బ్లైండ్ ప్రపంచ కప్ గెలుచుకున్న భారత జట్టును సభ అభినందించింది. 2025 ప్రపంచ కప్ గెలుచుకున్న మహిళా కబడ్డీ జట్టును కూడా సభ అభినందించింది. డెఫ్లింపిక్స్ లో 20 పతకాలు సాధించిన అథ్లెట్లను కూడా సభ్యులు ప్రశంసించారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ( SIR)తో సహా వివిధ అంశాలపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో లోక్‌సభ ఈరోజు కు వాయిదా పడింది. అటు రాజ్యసభ కూడా ఈరోజుకు వాయిదా పడింది.

NSD

**DAY JAISHANKAR BWC**

బయో సెక్యూరిటీని మరింత బలోపేతం చేయడానికి బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్ (BWC)ను బలోపేతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా తక్షణ సంస్కరణలు అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన 50 సంవత్సరాల బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్: గ్లోబల్ సౌత్ కోసం బయోసెక్యూరిటీని బలోపేతం చేయడం అనే సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ .... శాస్త్రీయ పురోగతి ప్రస్తుత ప్రపంచ పాలన చట్రాలను వేగంగా అధిగమించి , అంతర్జాతీయ భద్రతకు కొత్త ముప్పులను కలిగిస్తోందని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రతా పర్యావరణం అనిశ్చితంగా ఉన్న సమయంలో జీవ శాస్త్రాలలో ఆవిష్కరణ దుర్వినియోగానికి మధ్య ఈ సమావేశం రక్షణ గోడగా మిగిలిపోయిందని ఆయన అన్నారు.

(BYTE JAISHANKAR)

NSD

**JP NADDA- AIDS DAY**

ఈరోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా HIV AIDS గురించి మరింత అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి నివారణ చర్యలు ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను ఆయన సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. HIV సోకిన దానితో ప్రభావితమైన వారికి సంఘీభావంగా నిలబడటానికి , దాని వ్యాప్తి గురించి అపోహలు , అపోహలను తొలగించడానికి ఈ రోజు ఒక అవకాశంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

NSD

**PARLIAMENT STORY**

కెన్-బెట్వా నది అనుసంధానం జాతీయ ప్రాముఖ్యత కలిగిన బహుళార్థసాధక ప్రాజెక్టు అని కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు అన్నారు. ఈ ప్రాజెక్టు కింద 10 లక్షల 62 వేల హెక్టార్ల భూమి సాగు అవుతుందని అన్నారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ , ఈ ప్రాజెక్టు కింద 103 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించడం జరుగుతుందని , వీటిలో 27 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కూడా ఉంటుందని మంత్రి చెప్పారు.

NSD

**PM- GITA JAYANTI**

శ్రీమద్ భగవద్గీత ఆవిర్భావానికి సంబంధించిన గీతా జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణపై అమూల్యమైన సందేశాలతో కూడిన ఈ దివ్య గ్రంథం భారతీయ కుటుంబం , సామాజిక ఆధ్యాత్మిక జీవితంలో

అత్యంత విలక్షణమైన స్థానాన్ని కలిగి ఉందని సామాజిక మాధ్యమం పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. ఈ దివ్య గ్రంథంలోని శ్లోకాలు ప్రతి తరాన్ని నిస్వార్థ కర్మ వైపు ప్రేరేపిస్తూనే ఉంటాయని ఆయన అన్నారు.

NSD

**GITA JAYANTI- ABROAD**

ఇదిలా ఉండగా 5,000 సంవత్సరాల క్రితం కురుక్షేత్ర యుద్ధభూమిలో శ్రీకృష్ణుడు భగవద్గీత కాలాతీత బోధనలను అర్జునుడికి అందించిన గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈరోజు గీతా జయంతిని జరుపుకుంటున్నారు. విదేశాల్లోని అనేక భారత దౌత్య కార్యాలయాలు అంతర్జాతీయ గీతా మహోత్సవాన్ని జరుపుకున్నాయి. కెన్యాలో, భారత హైకమిషనర్ ఆదర్శ్ స్వైకా భగవద్గీత బోధనలో పాల్గొన్న కెన్యాలోని సంఘాలు సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, అమెరికాలో, హ్యూస్టన్‌లోని భారత కాన్సుల్ ప్రశాంత్ సోనా గీతా బోధనలు ఆధ్యాత్మిక మార్గదర్శి మాత్రమే కాకుండా ఆధునిక జీవితంలో సామరస్యం , బాధ్యత స్థితప్రజ్ఞతను ప్రేరేపించే భారత సజీవ సాంస్కృతిక వారసత్వం అని ఉద్ఘాటించారు.

NSD

**PM-BSF DAY**

ఈరోజు సరిహద్దు భద్రతా దళం BSF వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దళ సిబ్బందికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. BSF దేశ అచంచలమైన సంకల్పం , అత్యంత వృత్తి నైపుణ్యానికి ప్రతీక అని సామాజిక మాధ్యమం పోస్ట్‌లో మోదీ అన్నారు. BSF సిబ్బంది అసాధారణమైన మానవతా స్ఫూర్తిని కూడా ప్రధానమంత్రి ప్రశంసించారు. దేశానికి రక్షణ సేవలు అందించడం కోసం నిరంతరం కృషి చేస్తున్న దళానికి ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

NSD

PM-BSF DAY

Prime Minister Narendra Modi has extended his greetings to all personnel of the Border Security Force (BSF) on BSF Raising Day today. In a social media post, Mr Modi said that the BSF symbolises India's unwavering resolve and utmost professionalism. He added that the force serves with exemplary dedication, often operating in some of the most challenging terrains. The Prime Minister also praised the humanitarian spirit of BSF personnel, describing it as exceptional. He conveyed his best wishes to the force in their continued pursuit of serving and protecting the nation

PARLIAMENT STORY

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today said that the Ken-Betwa River link is a multi-purpose project of national importance. He said under this project 10 lakh 62 thousand hectares of area will be irrigated. Replying to supplementries during the question hours in Lok Sabha, the Minister said 103 megawatt hydro power projects will be built under the project,including 27 MW Solar power generation that will be benefiting 10 districts in Madhya Pradesh and 4 districts in Uttar Pradesh. Mr Yadav informed the house that 194 MCM drinking water supply will be provided to a population of 62 Lakh people. He added that the Ministry has given all the environment clearance to all the projects. He said all the necessary steps are being taken to protect the biodiversity and flora and fauna around the project. On 22nd March 2021, a historic agreement was signed between the Union Minister of Jal Shakti and the Chief Ministers of Madhya Pradesh and Uttar Pradesh to implement the first major centrally driven river interlinking project in the country. This project involves transfer of water from the Ken to the Betwa River through the construction of Daudhan Dam and a canal linking of the two rivers.The project is expected to boost socio-economic prosperity in the backward Bundelkhand region on account of increased agricultural activities and employment generation.

GITA JAYANTI- ABROAD

Gita Jayanti is being celebrated today. Several Indian diplomatic missions worldwide celebrated International Gita Mahotsav, reflecting on the timeless relevance and enduring wisdom of the Bhagavad Gita in contemporary times. In

Kenya, Indian High Commissioner to Kenya Adarsh Swaika expressed appreciation to associations and organisations in Kenya that are involved in the teaching of the Bhagavad Gita. According to the Indian High Commission in Nairobi, discourses on Shrimad Bhagavad Gita and chanting of shlokas were presented by representatives and students of ISKCON. Additionally, in the United States, the Indian Consul in Houston Prashant Sona emphasised that the teachings of the Gita are not only a spiritual guide but also a living cultural heritage of India that continues to inspire harmony, responsibility and resilience in modern life. The day commemorates the moment when Lord Krishna delivered the timeless teachings of the Bhagavad Gita to Arjuna on the battlefield of Kurukshetra, more than 5,000 years ago

PM- GITA JAYANTI

Prime Minister Narendra Modi extended his greetings to the people across the country on Gita Jayanti, associated with the advent of the Shrimad Bhagavad Gita today. In a social media post, Mr Modi said that this divine scripture, adorned with invaluable messages on the fulfilment of duty, has held an extremely distinctive place in the Indian family, social, and spiritual life. He added that the divine verses will continue to inspire every generation towards selfless action.

DAY JAISHANKAR BWC

External Affairs Minister Dr S. Jaishankar today called for urgent global reforms to strengthen biosecurity and fortify the Biological Weapons Convention (BWC). The Minister said this while addressing the Conference on 50 Years of the Biological Weapons Convention: Strengthening Biosecurity for the Global South in New Delhi. Dr Jaishankar noted that scientific advances are rapidly outpacing existing global governance frameworks, posing new risks for international security. He added that the convention remains the guardrail between innovation and misuse in the life sciences in an uncertain international security environment.

(BYTE JAISHANKAR)

Highlighting the transnational nature of biological threats, Dr Jaishankar said, international cooperation must remain central to any effective response, as threats move quickly and cross borders easily. He further underlined India’s

proposal for a National Implementation Framework, covering identification of high-risk agents, oversight of dual-use research, domestic reporting, incident management and continuous training. The External Affairs Minister emphasised India's role as a global health leader. He outlined five key strengths of the country stating that India makes 60 per cent of the world's vaccines and supplies over 20 per cent of global generic medicines. He added that 60 per cent of Africa's generics also come from India. The Minister also underlined that India is home to nearly 11 thousand biotech startups making it the third-largest biotech startup ecosystem worldwide.

**JP NADDA- AIDS DAY**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda highlighted the need for greater understanding of HIV and AIDS on the occasion of World AIDS Day today. In a social media post, he emphasized the importance of preventive measures and early testing to curb the spread of the virus. He said that the day serves as an opportunity to stand in solidarity with those infected and affected by HIV, while also dispelling myths and misconceptions about its transmission. Mr. Nadda also said that raising awareness, combating the stigma and discrimination associated with HIV and AIDS are collective responsibilities for society. He underscored the need to ensure equal access to healthcare, building a healthier and inclusive future for all.

**LS RS PROCEEDINGS**

The winter session of Parliament has begun today. The Session will provide a total of 15 sittings spread over a period of 19 days. When the Lok Sabha assembled at 11 AM, Lok Sabha Speaker Om Birla made obituary references and paid tribute to the passing away of Dharmendra, Col. (Retd.) Sona Ram Choudhary, Prof. Vijay Kumar Malhotra and Ravi Naik. The Speaker recalled their contributions to public life before the House observed a moment of silence in their memory. When the Lok Sabha took up Question Hour the opposition members started sloganeering on various issues including Special Intensive Revision of electoral rolls. Lok Sabha Speaker Om Birla expressed displeasure over the behaviour of the protesting members saying that disrupting the proceedings of the House is not appropriate. Despite the appeal, the opposition members continued with their protest following which, the Speaker adjourned the House till 12:00 noon. When the

Rajya Sabha met at 11:00 AM, Gurwinder Singh Oberoi, Chowdhry Mohammad Ramzan and Sajjad Ahmed Kichloo of Jammu and Kashmir National Conference took oath as Member of Parliament in the upper House.

Welcoming Chairman C P Radhakrishnan who presided over the Rajya Sabha for the first time today, Prime Minister Narendra Modi said that Mr Radhakrishnan's rise from an ordinary background to the Vice Presidency reflects the true strength of the country's democracy.

[PM ON VP WELCOME - ]

Deputy Chairman Harivansh also welcomed Mr Radhakrishnan.

Prime Minister Narendra Modi has said that the Winter Session is not just a ritual, but it fuels efforts to take India towards development. Addressing the media ahead of the winter session of parliament, Mr Modi said, India's economic rise today is reaching remarkable heights. He said, this momentum gives renewed confidence to India to be on the path towards becoming a developed nation. The Prime Minister added that India has proven that democracy can deliver.

**PM VIKSIT BHARAT**

Prime Minister Modi urged all parties that the winter session should not become a battleground for frustration born out of defeat, nor should it turn into an arena for arrogance born out of victory. the Lok Sabha and the Rajya Sabha during the session. The Winter Session is set to commence from Monday and will continue till 19th December. During the session, several important legislations are scheduled to be taken up for discussion and passage.

**EVE LOK SABHA ADJOURN**

The Lok Sabha has been adjourned for the day following the opposition uproar on various issues including Special Intensive Revision (SIR) of electoral rolls in various States and Union Territories. When the Lok Sabha assembled at 2 PM after the second adjournment, Union Finance Minister Nirmala Sitharaman moved the Manipur Goods and Services Tax (Second Amendment) Bill, 2025 for consideration and passing. The Bill aims to amend the Manipur Goods and Services Tax Act, 2017. Amidst the opposition ruckus, the bill was passed with voice vote. Earlier, when the Lok Sabha met at 12 Noon after the first

adjournment, the opposition members started sloganeering on the SIR and other issues and trooped into the well. They were demanding discussion on the SIR issue. Amid sloganeering, Finance Minister Nirmala Sitharaman introduced the Central Excise (Amendment) Bill 2025 to levy excise duty on tobacco and its related products. The Minister also introduced Health Security se National Security Cess Bill 2025 to impose cess on production of specified goods like pan masala. The House also extended the time for the presentation of the Report of the Select Committee on the Jan Vishwas (Amendment of Provisions) Bill, 2025 up to the last day of the second week of the Winter Session, 2025. The Lower House also extended the presentation of the Report of the Select Committee on the Insolvency and Bankruptcy Code (Amendment) Bill, 2025 up to the last day of the Session. Amidst the opposition protest, the Presiding Officer urged the protesting members to allow the House to function. As the noisy scene continued, the House was adjourned till 2 PM. Earlier, when the Lok Sabha assembled for the day at 11 AM, Lok Sabha Speaker Om Birla made obituary references and paid tribute to the passing away of former members of the House. The tribute was paid to Dharmendra, Col. (Retd.) Sona Ram Choudhary, Prof. Vijay Kumar Malhotra and Ravi Naik. The Speaker recalled their contributions to public life before the House observed silence in their memory. The House congratulated the Indian Women Cricket Team for winning the ICC Women's World Cup 2025 and the Indian team for winning the Women's T20 Cricket Blind World Cup. The House also extended its greeting to the Women Kabaddi team for winning the World Cup 2025. The members also lauded the athletes who secured 20 medals in Deaflympics. When the Lok Sabha took up Question Hour, the opposition members including Congress, DMK, TMC, Samajwadi Party, and others started sloganeering on various issues including Special Intensive Revision. Lok Sabha Speaker Om Birla expressed displeasure over the conduct of the protesting members saying that disrupting the proceedings of the House is not appropriate. Despite the appeal, the opposition members continued with their protest following which, the Speaker adjourned the House till 12 Noon.

**RS - PM VISHWAKARMA**

Government has said that two crore 72 lakh artisans have been enrolled under the PM Vishwakarma scheme so far. The Scheme was launched in 2023, for a period of five years to provide end-to-end holistic support to artisans and craftspeople of 18 traditional trades who work with their hands and tools.

Minister of State for Micro, Small and Medium Enterprises Shobha Karandlaje informed this in a written reply to a question in the Rajya Sabha. She said that over 23 lakh beneficiaries have been provided Skill training and seven lakh beneficiaries have been paid digital incentive amounting to over 23 crore rupees.